నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
బుధవారం | 16 జూలై 2025
పేజీలు 8





## ఉన్నత పాఠశాల విద్యార్థులకు
# త్రాగునీటి కష్టాలు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు రోజురోజకు త్రాగునీటి కష్టాలు తీవ్రమవుతున్నాయని పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు..మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో 6వ తరగతి నుంచి 10 తరగతి వరకు మిగతా 2లో



పాఠశాల బయట ఏర్పాటు చేసిన ట్యాంకు వద్ద చేరిన విద్యార్థులు



త్రాగునీటి కోసం ఎమ్మిగనూరు, కర్నూలు ప్రధాన రోడ్డును దాటుతున్న విద్యార్థులు

## సాగుకు సన్నద్ధమవుతున్న
# రైతన్నలు

- దిగువ కాలువకు చేరిన తుంగభద్రమ్మ
- నాలుగు సబ్ డివిజన్ పరిధిల్లో గంగామాతకు పూజలు నిర్వహించిన బోర్డు సెక్షన్ అధికారులు,రైతులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద సమీపంలో ప్రవహిస్తున్న ఎల్ఎల్సీ దిగువ కాలువలో మంగళవారం తుంగభద్రమ్మ పరవళ్ళుతొక్కింది.ఈ నెల 10వ తేదిన కర్ణాటక విజయనగర (హోస్పేట్) జిల్లా కేంద్రం వద్ద ఉన్న తుంగభద్ర జలాశయం నుండి బోర్డు ముఖ్య కార్యదర్శి ఒఆర్కే రెడ్డు,ఎస్ఈ నారాయణనాయక్ దిగువ కాలువకు నీటిని విడుదల చేసిన విషయం పాఠకులకు విధితమే.ఆ నీరు హొళగుంద నాలుగవ సబ్ డివిజన్ పరధిలోని 184వ కిలో మీటర్ వద్దకు చేరగానే బోర్డు ఎస్డీఒ సురేశ్,హొళగుంద, ఇంగళదహాల్, బసాపురం, హనావాళు సెక్షన్ అధికారులు సురేశ్, విజయ్‌కుమార్,దేవేంద్రప్ప,జడేప్ప,సిబ్బంది ,రైతులు, ప్రజలు గంగా మాతకు పూజలు చేసి కొత్తనీటిని నెత్తిన జల్లుకున్నారు.ఏఫ్రిల్ నెలలో కాలువకు నీటిని నిలుపుదల చేసి ఇప్పు డు నీటిని విడుదల చేశారు.దాదపు మూడు నెలల పాటు కాలువలో నీరు లేక వెలవెలబోయింది.ప్రస్తుతం కాలువకు నీరు చేరడంతో జలకళ సంతరించుకుంది. కాలువకు నీరు వస్తున్నాయని సమాచారం అందుకున్న రైతులు,ప్రజలు ముందుగానే బ్రిడ్జి వద్దకు చేరుకుని కాలువలో పారుతున్న నీటిని చూసి సంతోషం వ్యక్తం చేశారు. మిగతా 2లో





హొళగుంద వద్ద కాలువకు చేరిన నీటిని తిలకిస్తున్న రైతులు,ప్రజలు

## ఆన్‌లైన్ మోసాల పట్ల
# జాగ్రత్తగా ఉండాలి

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నకిలీ ఉద్యోగాలు, ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్లతో జరిగే ఆన్‌లైన్ మోసాల పట్ల నిరుద్యోగ యువత జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆన్‌లైన్ ద్వారా నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నకిలీ కంపెనీలు, ఫేక్ నోటిఫికేషన్లు, జాతీయ/ మిగతా 2లో

## మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి
# కసరత్తు

- కర్నూలు జిల్లాకు 50 విద్యుత్ బస్సులు రాక



**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణానికి ఆగస్టు 15వ తేదీన ప్రారంభంకానున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మహిళల ఆర్‌టిసిబస్సుల్లో ఉచిత ప్రయాణానికి ఏర్పాట్లు చేయాలని ప్రజారవాణా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రజా రవాణా అధికారులు అవసరమైన బస్సులు సమకూర్చుకొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు మిగతా 2లో

## ప్రభుత్వ ఏడాది పాలనపై
# ప్రజల్లో సంతృప్తి..

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్
- లక్ష్మీ నగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్
- ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో చేసిన మంచిని వివరించిన మంత్రి టి.జి భరత్

2లో



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న మంత్రి టీజీ.భరత్

సూర్య



# సాగుకు సన్నద్ధమవుతున్న రైతన్నలు

(మొదటి పేజి తరువాయి)



గంగామాతకు పూజలు చేస్తున్న బోర్డు సెక్షన్ అధికారులు

కాలువ నీటి ద్వార రైతులకు సాగునీరు,ప్రజలకు త్రాగునీరు అందుతాయన్నారు.ఆయితే కాలువ కింద సాగు చేసుకుంటున్న భూములలో వరి,ఆరుతడి పంటలను సాగు చేసే రైతన్నలు సాగుకు సన్నద్ధం అవుతున్నారు .గురవారంకు ఆంధ్రా సరిహద్దు హనవాళు సెక్షన్‌కు నీరు చేరుతాయని అధికార వర్గాలు తెలిపారు.ఇదిలా ఉండగా తుంగభద్ర జలాశయంలో గరిష్ట నీటి మట్టం 1633 అడుగులకు గాను 1625. 80 అడుగుల కనీష్ట నీట్టిమట్టం ఉంది.కెపాసిటీ 105.788 టీఎంసీల నీటి సామర్థ్యంకు గాను 79.135 టీఎంసీల నీటి నీల్వ ఉంది.జలాశయంకు ఇన్‌ఫ్లో 37,327 క్యూసేక్స్‌ల నీరు చేరుతుంది.అవుట్ ఫ్లో 25,021 క్యూసేక్స్‌ల నీరు వివిధ కాలువలకు, డ్యాంకున ఉన్న 33 గేట్లులలో 5 గేట్లు ద్వార రెండున్నర అడుగుల మేర నీటిని నదికి వదిలారు.

**ADONI MUNICIPALITY**

**e-Procurement Short Tender Notice**

**Roc.No.14/2025-26-E1** **Dated: 15-07-2025**

Invites Tender Notice under General Funds

Down loading Start date and Time : 16-07-2025 @ 11.00 AM

Down loading End date and Time : 22-07-2025 @ 3.00 PM

For Further details the tenderer may visit e-procurement platform on **w.w.w.tender.apeprocurement.gov.in** or Cell No. 98499 05859

**Sd/-**
**Commissioner**
**Adoni Municipality**

**CHANG OF NAME**

I MIDDE MALLIKA W/O ARMY NO : 15256335A L/NK MIDDE SUDHAKAR R/O NANDAVARAM, BANAGANAPALLI, KURNOOL ANDHRA PRADESH. PIN: 518124 DECLARED THAT MY NAME IS ABBALA MALLIKA WRONGLY MENTIONED IN MY HUSBAND ARMY RECORDS BUT MY CORRECT NAME - MIDDE MALLIKA ALL CONCERNED NOTE THIS

# మాదక ద్రవ్యం లభ్యం

### పోలీసుల అదుపులో యువకుడు

**వెల్దుర్తి,మేజర్ న్యూస్ :** క్రిష్ణగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 44 పై అమకతాడు టోల్గేట్ వద్ద ఉన్న మంజీరా హొటల్ వద్ద మంగళవారం మధ్యాహ్నం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక యువకుడి పై అనుమానంతో తనిఖీ నిర్వహించడం జరిగిందని,బెంగళూరు నుండి హైదరాబాద్ వెళుతున్న ఆ యువకుడి వద్ద మాదక ద్రవ్యం లభించడంతో పోలీసులు ఆ యువకుడిని అదుపులోనికి తీసుకున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

# విద్యార్థులు సానుకూల ధృక్పథాన్ని కల్గి ఉండాలి




**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు జీవితంలో విజయం సాధించాలంటే సానుకూల ధృక్పథం,క్రమశిక్షణ అంకిత భావం పట్టుదల,కల్గి ఉండాలని సెట్కూరు సిఈఓ డాక్టర్ వెణుగోపాల్ అన్నారు.మండల పరిధిలోని కంబాలపాడు గురుకుల పాఠశాల,కృష్ణగిరి కస్తూరిబా పాఠశాల,ఆదర్శ పాఠశాలలో జరిగిన వ్యక్తిత్వ వికాసం కెరియర్ కౌన్సిలింగ్ వంటి అంవాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. చైల్డ్ సైకాలజిస్టు జ్యోతిర్మయి,ఎంపిడిఓ జి.మోహన్‌కుమార్, ఎంఈఓ మైకెల్,కళాశాలల ప్రిన్సిపాల్‌లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి




అవగాహన కల్పిస్తున్న డిప్యూటి ఎన్నికల అధికారిణి మంజుల

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని డిప్యూటి ఎన్నికల అధికారిణి మంజుల తెలిపారు. మంగళవారం కోవెలకుంట్ల తహశీల్దార్ కార్యాలయంలో ఓటరు దినోత్సవం సందర్భంగా మండల స్థాయి బిఎల్‌ఓలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అర్హులందరూ ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు న మోదు చేసుకోవాలని అన్నారు. ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే బిఎల్‌ఓలు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ఓటు నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. తొలగింపులు, సవరణలు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు.

# ఉన్నత పాఠశాల విద్యార్థులకు త్రాగునీటి కష్టాలు

(మొదటి పేజి తరువాయి)

1750 విద్యార్థులు ఉన్నారని, వారి త్రాగునీటి కోసం విద్యాశాఖ అధికారులు కేవలం 15 కోళాయిలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఇందులో కొన్ని కోళాయిలు పని చేయడం లేదు. మిగిలిన కోళాయిలకు త్రాగునీటి కోసం పేట్లలను క్లీన్ చేసుకునేం దుకు బాలికలు గుమ్మిగూడడంతో ఇక చేసేది లేక మగ పిల్లలు ఆరుబయట ఉన్న నీటిట్యాంక్లను ఆశ్రయిస్తున్నారు. అక్కడే నీరు త్రాగి భోజనం ప్లేట్ను క్లీన్ చేసుకొని పాఠశాలకు వెళుతున్నారని తెలిపారు.పాఠశాలలో త్రాగునీటి కొలాయిలు సరిపడ్డ లేకపోవడం వల్లనే మధ్యాహ్న భోజనం సమయంలో భోజనం చేసిన విద్యార్థులు పాఠశాల ఆరుబయట ఏర్పాటు చేసిన నీటి ట్యాంక్ను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందని పాఠశాలను కంచె ఎమ్మిగనూరు, కర్నూలు ప్రధాన రహదారి దాటి ఆరుబయటకు త్రాగునీటి కోసం విద్యార్థులు వస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు దాహార్తి తీర్చుకోవాలనే ఆతురతతో రోడ్డు దాటే సమయంలో ఏదైన ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు లేక పోలేదని అనుకోకుండా



మధ్యాహ్న భోజనం అనంతరం గుంపుగా చేరి ప్లేట్లు కడుతున్న విద్యార్థినీలు

ప్రమాదాలు సంభవిస్తే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని వారు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి విద్యార్థులు భోజన సమయంలో త్రాగునీటి కోసం ఆరుబయటకు రాకుండా పాఠశాలలో మరిన్ని కొళాయిలు ఏర్పాటు చేసి విద్యార్థుల త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

అంతర్జాతీయ ఉద్యోగ అవకాశా పేరిట మోసగాళ్లు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. యువత అధిక ఆదాయ ఆశ, విదేశీ అవకాశాల పేరుతో మోసానికి గురవుతున్నారన్నారు. యుపిఎస్‌సి, ఎస్ఎస్‌సి, ఆర్ఆర్‌బి, ఏపిపిఎస్‌సి వంటి సంస్థల పేరుతో ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్లు, ఐటి కంపెనీలు, దుబాయ్, కెనడా, సింగపూర్ వంటి దేశాల్లో ఉద్యోగాలు ఉన్నాయని చెప్పి ప్రాసెసింగ్ ఫీజు, వీసా చార్జీల పేరిట పెద్ద మొత్తంలో డబ్బు తీసుకుంటారన్నారు. ఇంటర్వ్యూ లేకుండ నేరుగా ఆఫర్ లెటర్ పంపిస్తారన్నారు. ఆఫర్ ఎంత ఆకర్షణీయంగా ఉన్నా, నిజమైన ధృవీకరణ లేకుండా ఎటువంటి ఆర్థిక లావాదేవీ చేయకూడదని, కొత్త కొత్త రూపాలలో మోసగాళ్లు వస్తున్నారని నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి..

**కర్నూలు మేజర్‌న్యూస్,బ్యూరో :** ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 24వ వార్డు లక్ష్మీ నగర్లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదాఅని తెలుసుకున్నారు.ఏఏ పథకాలు అందుతున్నాయో వివరాలు అడిగారు. ఏడాది కాలంలో మీకు ఎమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగారు.అనంతరం మంత్రితో స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు తమకు అందుతున్నాయని బదులిచ్చారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం పథకాలు తమకు వర్తించినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వార్డులో పేరుకుపోయిన సమస్యలు కూడా పరిష్కారమయ్యాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రి టి.జి భరత్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ఎన్నికల సమయంలో మాటిచ్చిన విధంగా అన్ని హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ ఇస్తున్నామని, తల్లికి వందనం, అన్నా క్యాంటిన్ల వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తో రాష్ట్రానికి పరిశ్రమలు భారీగా వస్తున్నాయన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు వయస్సుని ఉద్దేశించి వైఎస్ఆర్సిపి నేతలుచేస్తున్న వ్యాఖ్యలుబాధాకరమని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఇలాంటివ్యాఖ్యలు వైఎస్ఆర్సిపి నేతలుతప్పమరెవరు చేయరన్నారు. ఇప్పటికే ప్రజలు వీరికి 11 సీట్లు ఇచ్చారని.. ఇలాంటి వైఖరి కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో అవి కూడా దక్కవన్నారు.

# మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి కసరత్తు

(మొదటి పేజి తరువాయి)

పథకాన్ని అమలు చేయడానికి ఉమ్మడి కర్నూలు జిల్లాలో రోజుకు రూ.20నుంచి రూ.30లక్షల వరకు ఆర్‌టిసిపై భారం పడనున్నది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం విద్యుత్ బస్సులను కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నది. ఉచిత ప్రయాణ పథకానికి కర్నూలు జిల్లాకు 50బస్సులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఒక్కసారి చార్జింగ్ చేస్తే ఒక విద్యుత్ బస్సు 300 కి.మీల వరకు ప్రయాణం చేయవచ్చు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో బస్సు డిపోలు 12, ప్రతిరోజు తిరిగే బస్సులు 785, బస్సులు తిరిగే కి.మీలు 2,22,724, ప్రయాణీకులు 2లక్షల మంది, మహిళా ప్రయాణికులు 80వేల మంది వున్నారు.

**పక్కన పెట్టిన పాతబస్సులు :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో 100బస్సులు పనికిరావని ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు తెలిపారు. రవాణా చట్టం ప్రకారం 15సం॥లు దాటితే అలాంటి బస్సులు పనికి రావని చెప్పారు. 100కొత్త బస్సులు వచ్చాయి.

**పెరగనున్న ఆక్యుపెన్సీరేషియో :** మహిళల ఉచిత బస్సు ప్రయాణంకు కర్నూలు జిల్లాకు 50బస్సులు వస్తాయి. కర్నూలు జిల్లాలో 40శాతం వరకు మహిళా ప్రయాణికుల ఆక్యుపెన్సీరేషియో (ఓ.ఆర్) ఉందని అధికారులు తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తే ఆక్యుపెన్సీరేషియో 40శాతం నుంచి 60శాతం పెరగవచ్చని అధికారులు చెబుతున్నారు.

# చౌడేశ్వరీ అమ్మవారి ఆలయాభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు నిజామాబాద్ వాస్తవ్యులు ఉప్పల హనుమంతరావు వారి ధర్మపత్ని సీతామహాలక్ష్మి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం రూ. 25వేల రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీ అభివృద్ధి ఛైర్మెన్ పివి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేద పండితులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.



## పెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం

**– కమీషనర్ పి విశ్వనాథ్**



ప్రదేశాలను పరిశీలిస్తున్న కమీషనర్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని వీధి వ్యాపారుల కోసం పెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వెంకటరమణ కాలనీ, బిర్లాకాంపౌండ్, సి క్యాంపు ప్రాంతాల్లో పెండింగ్ జోన్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. అలాగే పాత నగరం, చిదంబరావు వీధిలో శిథిలావస్థకు చేరిన అమీర్‌మియ్య భవనాన్ని పరిశీలించారు. అంతకుముందు శ్రీరామ్ నగర్, దేవనగర్, గాయత్రీ ఎస్టేట్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక పెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తద్వారా రహదారులపై ట్రాఫిక్ ఏర్పడకుండా, వీధి వ్యాపారులు పెండింగ్ జోన్లలో వ్యాపారం చేసుకోవచ్చని చెప్పారు. పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, బిల్డింగ్ సూపర్‌వైజర్ అంజాద్ బాష, పారిశుద్ధ్య తనిఖీదారుడు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ



నీట్‌లో ర్యాంక్ సాధించిన కొంగటి నిషిత

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** ప్రముఖ శుభం విల్లాస్ అధినేత కొంగటి ప్రశాంత్ కుమార్తె కొంగటి నిషిత నీట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దేశవ్యాప్త నీట్ ఫలితాల్లో 5600 ర్యాంక్ సాధించగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 175వ ర్యాంక్ సాధించి శభాష్ అనిపించుకుంది. నిషిత సాధించిన విజయం పట్ల ఆమె జేజినాన్న రిటైర్డ్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కొంగటి పద్మనాభమూర్తి ఆనందం వ్యక్తం చేశారు. శుభం విల్లాస్ సిబ్బందితోపాటు ప్రశాంత్ సన్నిహిత వర్గాలు నిషితకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిషిత మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన వైద్యవిద్యను అభ్యసించడం ద్వారా పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యాలు ఉంటే నాయకులు కావొచ్చు



మాట్లాడుతున్న జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు నైపుణ్యం సంపాదించుకుంటే ప్రతి ఒక్కరు నాయకులు కావచ్చని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో వరల్డ్ యూత్ స్కిల్స్ డే విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నైపుణ్యం పెంచుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా కొత్తకొత్త స్కిల్స్ నేర్చుకోవచ్చన్నారు. ఎక్సెల్‌లో నైపుణ్యం సంపాదించాలని దానికి సమయం కేటాయించాలన్నారు యువతలో నైపుణ్య శక్తి నేర్చుకోవాలన్న తపన ఎక్కువగా ఉంటాయన్నారు. మనమే పదిమందికి ఉపాధి కల్పించే స్థాయిలో ఉంటారని సందేశం ఇచ్చారు. నూతన ఆవిష్కరణ ల నైపుణ్యాలను ఏర్పర్చుకోవాలని ప్రయత్నాలు చేయాలని అన్నారు. చదువు మాత్రమే కాకుండా నైపుణ్యాలలో కూడా ప్రవీణ్యం పొందాలని తె లిపారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ర్యాంకులతో ఉద్యోగాలు తెచ్చుకొనే రోజులు పోయాయని నేటి ప్రస్తుత కాలంలో నైపుణ్యం ఉంటేనే ఉద్యోగానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నైపుణ్యాలు నేర్చుకోవడానికి ప్రయత్నం చేయాలని ఇలాంటి సమయం మళ్లీ తిరిగి రాదని చెప్పారు. విద్యార్థులు స్ఫూర్తి పొందాలని అన్నారు. కళాశాలలో ఇంక్యుబేషన్ సెంటర్ ఉందని ఈసెంటర్‌లో విద్యార్థులకు నైపుణ్యాలు కావాల్సిన సదుపాయాలు కళాశాలలో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాభివృద్ధికి నైపుణ్యాలు నేర్చుకుని యువత సహాయ పడాలన్నారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రగతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలను ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని తెలిపారు. నైపుణ్యాల విషయంలో విద్యార్థులు సామాజిక మాధ్యమాల ద్వారా నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి, విజయకాంత్, హిమబిందు, మురళీధర్, మహేశ్, గుప్తా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమయాన్ని పాటించి మంచి బోధనను అందించండి



కబీర్‌సాబ్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**హొళగుంద,మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు పాఠశాలలకు వేళలకు హజర్రై విద్యార్థులకు మంచి బోధనను అందించాలని ఎంఈఒ.2 కబీర్‌సాబ్ అన్నారు.ఎంఈఒ.2 కబీర్‌సాబ్ అదనపు బాధ్యతలు చేపట్టినందుకు ఈ సందర్భంగా యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్,మం డల అధ్యక్షుడు హెచ్‌వై,శేషాద్రి,హాలహర్వి మండల అధ్యక్షుడు రామాంజనేయులు,కార్యదర్శులు పుల్లయ్య, ఎర్రిస్వామి, ఎంఆర్‌సీ కార్యాలయంలో ఆయనను కలిసి శాల్వను కప్పి పూలమాలతో సత్కరించారు.జిల్లా కార్యదర్శి వెంకటేశ్ మాట్లాడుతు పాఠశాలలు తెరచి నెల దాడిన కన్నడ,ఉర్దూ మీడియం విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జె క్టు పాఠ్యపుస్తాకాలు ఇంత వరకు అందలేదన్నారు.కన్నడ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయుల కోరత త్రీవంగా వేధిస్తుందని డిఎస్సీ ద్వార ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ అయేంత వరకు ప్రభుత్వం ఆకాడమిక్ ఇన్స్ట్రక్చర్స్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



వినతిపత్ర ం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు, గర్భవతులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.26 వేలు వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగమణి, రమణకుమారిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ గ్రీవెన్స్ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ డా.వెంకటరమణకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పిహెచ్‌సిలలో నేటికి వ్యాక్సిన్ బాక్సులు ఆశాలతో తెప్పిస్తున్నారని ఆశా వర్లకు అధిక పనిభారం తగ్గించాలని అన్నారు. క్లీనింగ్ పనులు సైతం ఆశాలతో చేయిస్తున్నారని చేయకపోతే బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. ఆశాలకు గ్రూపు ఇన్స్యూరెన్స్ రూ.10 లక్షలు కల్పించాలని కోరారు. ఆశాల సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నమ్మ, శివమ్మ, వరలక్ష్మి, కృపావతి, వెంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

**– మౌళిక సదుపాయాలు కల్పిస్తాం**

**– దత్తత కుటుంబాలతో తహశీల్దార్**



గిరిజనులతో మాట్లాడుతున్న తహశీల్దార్ పద్మావతమ్మ

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిరుపేదలైన కుటుంబాలను దత్తత తీసుకుని వారికి మౌళిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా బండిఆత్మకూరు తహశీల్దార్ పద్మావతమ్మ మండల పరిధిలోని చిన్నదేవలాపురం మజారా గ్రామమైన నారపురెడ్డికుంట, చెంచుగూడెంలలో నిరుపేదలైన 3 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగింది. మంగళవారం తహశీల్దార్ పద్మావతమ్మ గిరిజన గూడెంలో పర్యటించి దత్తత తీసుకున్న కుటుంబాల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. గిరిజనులు మాట్లాడుతూ తమకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, నివాసం ఉండేందుకు ఇంటి స్థలాలు లేవని అన్నారు. ముఖ్యంగా తాము పంటలు పండించుకునేందుకు తమ పొలాలకు సాగునీరు రావడం లేదని తమ పొలాలకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన గూడెంలో ఐటిడిఏ పరిధిలో నిర్వహిస్తున్న గిరిజన పాఠశాలలో విద్యను బోధించేందుకు సరైన ఉపాధ్యాయుడు లేకపోవడంతో గిరిజన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తమకు ఉన్నత విలువలు కలిగిన ఉపాధ్యాయుడిని కేటాయించాలని తహశీల్దార్ దృష్టికి గిరిజనులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పద్మావతమ్మ మాట్లాడుతూ సమస్యలన్నీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నదేవలాపురం సర్పంచు ఆవులపాటి మధుసుధన్ చౌదరి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**గూడెంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తాం**

**– మెడికల్ ఆఫీసర్ హేమంత సమీర**

గిరిజన గూడెంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి గిరిజనులు తగిన వైద్య సేవలు అందిస్తామని దీర్ఘకాలిక సమస్యలుంటే వాటిని గుర్తించి మెరుగైన వైద్యం కోసం నంద్యాల జిజిహెచ్‌కు తరలిస్తామని నారాయణాపురం గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.హేమంత సమీర పేర్కొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే గ్రామాల్లో స్వచ్ఛత



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతోనే గ్రామాలు స్వచ్ఛతగా ఉంటాయని జడ్‌పి సిఈఓ నాసరరెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోని లొద్దిపల్లె గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణలో భాగంగా జడ్‌పి సిఈఓ నాసర రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసులు ఇంటింటి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికి తిరిగి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికి తిరిగే చెత్త సేకరణ వాహనం ఇంటి దగ్గరికి వస్తుందా అని ప్రజలతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే చెత్త సేకరణపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు శాతం, రికార్డులను పరిశీలించారు. మంచినీటి సరఫరా అవుతున్న ట్యాంకుల వద్దకు వెళ్లి శుభ్రం చేసిన క్లోరిన్ తేదీలను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

## లేజర్ రన్ విజేతలకు అభినందన




గెలుపొందిన క్రీడాకారులతో ఇంచార్జ్ డిఎస్‌డిఓ భూపతిరావు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 12నుంచి 14వరకు నర్సారావుపేటలో జరిగిన 8వ రాష్ట్ర స్థాయి లేజర్ రన్ పోటీలలో జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించినట్లు జిల్లా సంఘం కార్యదర్శి మంచికంటి అవినాష్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కర్నూలు ఔట్‌డోర్ స్టేడియం నందు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు హాజరై గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసపత్రాలతో పాటు వ్యక్తిగత బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఏ అథ్లెటిక్స్ కోచ్ కాశీరావు, వాటర్ స్పోర్ట్స్ కోచ్ శేఖర్, గెలుపొందిన క్రీడాకారులు వెంకటభరత్, వెంకటేశ్వరి, రూప, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో గురుసు రోడ్డు

**– వెల్లాలల లలితమ్మ**

**ఆదోని, మేజర్ న్యూస్ :** నిత్యం రహదారికి తమ సొంత నిధులతో గరుసు రోడ్డు వేయించినట్లు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ, పదిరోజుల క్రితం వర్షాలు వచ్చినప్పుడు రోడ్లపైన విపరీతమైన నీరు ప్రవహిస్తూ, ప్రజలు నడవడానికి కూడ వీలు లేకుండా ఉన్న పరిస్థితులను ప్రత్యేక్షంగా చూసిన కౌన్సిలర్ వెల్లాల లలిత మధుసూదన శర్మ ప్రజలకు ఇచ్చి హామీ మేరకు మంగళవారం సొంత నిధులతో గరుసు వేయించి రోడ్లపైనే నీరు రాకుండా చర్యలు తీసుకొని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. సొంత నిధులతో గరుసు తోలించి దగ్గరుండి పనులు చేయించినందుకు కౌన్సిలర్ లలిత మధుసూదన శర్మకు కాలనీ ప్రజలు అభినందించారు.



గరుసును వేయిస్తున్న కౌన్సిలర్

సూర్య
www.suryaa.com
బుధవారం | 16 జూలై 2025

రైతులకు పంట రుణాలు..
వివిధ అంశాలపై సమావేశం

# మండల స్థాయి బ్యాంకర్ల ఉమ్మడి సమావేశం



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రవీందర్‌కుమార్, హాజరైన అధికారులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ హాలులో మంగళవారం నంద్యాల నియోజకవర్గం, మండల స్థాయి బ్యాంకర్ల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రవీందర్‌కుమార్, నాబార్డు అధికారి కార్తీక్, డిఆర్‌డీఏ అధికారి శ్రీధర్‌రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, ఏఈలు, బ్యాంక్ మేనేజర్లు, వెలుగు, మెప్మా, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ జనసురక్ష శిబిరాల్లో చురుకుగా పాల్గొనాలని, పాత ఖాతాలరీ కెవైసిని మెరుగుపరచాలని, డోర్మాంట్ ఖాతాల యాక్టివేషన్, ఏపివై బీమా పథకాలతో అన్ని ఖాతాలను కవర్ చేయాలన్నారు. అన్ని బ్యాంకులు అర్హత కలిగిన కౌలు రైతులకు పంట రుణాలు, పశుసంవర్ధక శాఖ, మత్స్య ఫైనాన్స్‌కు ఆర్థిక సహాయం చేయాలన్నారు. అర్హత ఉన్న అని పంట రుణాలను బ్యాంకులు గడువులోపు కవర్ చేయాలన్నారు. బ్యాంకులు రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు వ్యవసాయ కాలపరిమితి రుణాలు, వ్యవసాయ క్లినిక్‌లు, వ్యవసాయ వ్యాపార కేంద్రాలకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. బ్యాంకులు ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న ఎంసిపిలను క్లియర్ చేసి మహిళలకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. జిల్లాలో మహిళల నేతృత్వంలోని ఎంటర్‌ప్రైజేస్ ఫైనాన్స్‌ను కూడా మెరుగుపరచాలని వివిధ బ్యాంకు మేనేజర్లు ఈకింది సమస్యలను వ్యక్తం చేశారు. కొన్ని భూములలో 1బి ఉత్పత్తి కాకపోవడం, కొన్ని సందర్భాల్లో ల్యాండ్‌లార్డ్ పోర్టల్ కొత్త పాస్ పుస్తకాల రికార్డులను చూపించడం లేదు. చార్జ్ సృష్టించబడిన భూములను చట్టబద్ధమైన వారసులకు అమ్ముతున్నారు బదిలీ చేస్తున్నారు. రికవరిలో మెప్మా విభాగం మద్దతు ఇవ్వడంవ లేదన్నారు.

# ఘనంగా ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రపంచానికి ప్లాస్టిక్ సర్జరీని పరిచయం చేసింది మన దేశ ప్రాచీన వైద్యుడు సుశ్రుతుడు అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ అన్నారు. మంగళవారం ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది జూలై 15న ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మెడికల్ కాలేజీ ఆవరణలో గల సుశ్రుతుడు విగ్రహానికి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా చిట్టి నరసమ్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ సాయి సుధీర్‌లు పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం 600సం॥ల క్రితమే హిందూ నాగరికత ప్రాంతంలో ప్లాస్టిక్ సర్జరీలు సుశ్రుతుడు చేశాడని తెలిపారు. ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవాన్ని అసోసియేషన్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జరీ ఆఫ్ ఇండియా అప్పటి ప్రభుత్వాన్ని కోరగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో జూలై 15న ప్రకటించారన్నారు. ప్రపంచ దేశాలన్నీ ప్రతి ఏడాది జూలై 15న ప్లాస్టిక్


సుశ్రుతుడుకు నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్, సూపరింటెండెంట్, వైద్యులు

సర్జరీ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. తల వెంట్రుకల నుండి అరికాళ్ల వరకు ప్లాస్టిక్ సర్జరీ విభాగం సేవలందిస్తుందన్నారు. వైష్ణవి నర్సింగ్ హోమ్ సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ భానుమూర్తి ప్లాస్టిక్ సర్జరీ విభాగపు లైబ్రరీ పుస్తకాల కొరకు రూ.25వేలను విరాళంగా అందించినట్లు తెలిపారు. అనంతరం ప్లాస్టిక్ సర్జరీ వార్డులో రోగులకు స్నాక్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ సర్జరీ హెచ ఓడి మంజుల భాయ్, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ప్రకాష్, ప్రొఫెసర్ డా రాజా రవికుమార్, డా హరిచరణ్, ప్రొఫెసర్లు విజయ చంద్ర మౌళి, డాక్టర్ సింధు ప్రియాంక, డాక్టర్ పార్వతిలు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్న సిఎం.. చంద్రబాబు

## – ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి


సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గుట్టపాడు, కొంతలపాడు గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, కొంతలపాడు యు శ్రీనివాసులు, టిడిపి శ్రేణులు, గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఎవరికైనా పథకాలు అందాయా లేదా అని ఆరా తీశారు. పలువురు గ్రామస్తులు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుపరిపాలన అంటే ఏమిటో ఏడాదిలో చూపించామని తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీలు 90శాతంపైగా నెరవేర్చామన్నారు. త్వరలోనే ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాలు, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తామన్నారు. వైసిపి పాలనలో నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రికార్డు స్థాయిలో డ్రైనేజీలు, రోడ్లు నిర్మించామన్నారు. ఓర్వకల్లు మండలాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తే గ్రామాల్లోని యువతకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వినర్ గోవిందరెడ్డి, మండల నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, ఓర్వకల్లు రాంభూపాల్ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, కన్నమడకల సుధాకరయ్య, నన్నూరు సింగిల్ విండో చైర్మన్ నాగేశ్వరరెడ్డి, పాలకొలను సుధాకర్ రెడ్డి, చంద్ర పెద్ద స్వామి, సోమయాజుల పల్లె మాజీ సర్పంచ్ నాగమల్లేష్, కొంతలపాడు నాయకులు వెంకటేశ్వర్లు, హరిరాము, భోయ విజయుడు, కోటేశ్వరరావు, మధుసూదన్‌గౌడ్, రసూల్, నన్నూరు సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం

## – ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, పార్టీ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జూపాడుబంగ్లా మండలంలోని 80 బన్నూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. అదే విధంగా ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వాటిని సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలు ఏ విధంగా ప్రజలకు అందిస్తామని తెలియజేశారు. అదే విధంగా 80 శాతం హామీలను పూర్తి చేశామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.3 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచామని దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ఆగష్టు నెలలో ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి, గువంట్రెడ్డి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవికాంత్, కృష్ణా రెడ్డి, లక్ష్మణ్ గౌడు, వేణుగోపాల్ రెడ్డి, జంగాల పెద్దన్న, రామ్మోహన్ రెడ్డి, నల్లబోతుల రాముడు, దేవసహాయం, రసూల్, షాలు బాషా, మహబూబ్‌బాషా, గొల్ల శేఖర్, ప్రసన్న లక్ష్మి, శేఖర్ గౌడు, అడ్డాకుల ప్రసాద్, సుబ్బన్న, నాగరత్నం, మండల అధికారులు ఎంపీడో గోపకృష్ణ,తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, డిప్యూటి ఎంపీడీఓ పద్మావతి, ఏపీఎం అంబమ్మ, ఏపీఓ రేష్మ, పంచాయతీరాజ్ ఏఈ బషీర్, ఎంఈఓ చిన్న మద్దిలేటి, వెటర్నరీ ఏడిఏ రామాంజనేయ నాయక్, ఏఓ కృష్ణా రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## – సుపరిపాలనలో తొలి అడుగులో ఎన్ఎండి ఫిరోజ్


సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. నంద్యాల పట్టణం 39వ వార్డులో ఆ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మాన్ని 14వ రోజు మంగళవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. ప్రజలు ఫిరోజ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అందుకే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సుమారు 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ గోవింద నాయుడు, కామిని మల్లికార్జున, ఉప్పరి సురేష్ కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖలీల్, నూరుల్లా, అప్సర్, షబ్బీర్, అల్లా మాలిక్ జాకీర్, ఆదినారాయణ, అనీఫ్, జంబులయ్య, సాహెబ్, అబ్దుల్లా, ఖాజా మొహిద్దీన్, జైలాన్, మహిళా నాయకురాలు పద్మ, బూత్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## – తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జీ రాఘవేంద్రరెడ్డి



**కోసిగి మేజర్ న్యూస్:** ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం తుంబిగనూరు గ్రామంలో ఇంటింటికి తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా తెలుగుదేశం నాయకులు ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పథకాలు వచ్చాయా.. అమ్మకు వందనం పిల్లలకు వచ్చిందా.. అంటూ పలకరిస్తూ ఇంటింటికి తిరిగారు. అలాగే తుంబిగనూరు నుండి జంపాపురం గ్రామం వరకు సుమారు 6కి.మీ.ల రోడ్డు 10లక్షలతో పనులు చేపడుతున్నామన్నారు. అలాగే 5లక్షల రూపాయలతో గ్రామంలో డ్రైనేజి, సిసిరోడ్డు పనులు కూడా చేపడుతున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సును అమలుచేస్తుందని ఆయన తెలిపారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కూడా స్వరం సిద్ధంచేసినట్లు రైతుల అకౌంట్‌లలోకి త్వరలో పంపిపిణీచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి, జ్ఞానేష్, నాడిగినిగేరి అయ్యన్న, వక్రాణి వెంకటేశులు, హొళగుంద కోసిగయ్య, నాడిగినిగేరి తాయన్న, చింతలగేని నర్సరెడ్డి, వారం గోపాల్, అనుమేష్, వారం భీమయ్య, నర్సప్ప, సొట్టయ్య, సాతనూరు వెంకటేష్ పాల్గొన్నారు.

# యువతకు పెద్దపీట : ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సభ్యులు

**కోసిగి మేజర్ న్యూస్:** వైకాపా పార్టీ పరిపాలనలోకి రావాలన్నా.. పార్టీ అభివృద్ధి చెందాలన్నా.. అది యువతతోనే సాధ్యమవుతుందని అందువల్ల యువతకు పదవుల నియామకంలో పెద్దపీట వేయడం జరిగిందని ఎమ్మెల్యే బాలనాగరెడ్డి అన్నారు. మంగళవారం ఎంపిపి లవకుశీరన్న, ముకుందకృష్ణ, కాంట్రాక్టర్ నాగరాజు, కొరివి నాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యకర్తలను ఇబ్బందిపెడితే సహించేది లేదన్నారు. అలాగే పార్టీ అభివృద్ధికి కష్టపడాలని రాబోయే పంచాయితీ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషిచేయాలన్నారు. అనంతరం మండల బిసిసెల్ అధ్యక్షులు కట్టెల నరసింహులు, సోషల్‌మీడియా విభాగ కార్యదర్శి లోకరెడ్డి, సందిపోగు అయ్యప్ప, మండల యూత్ వింగ్ అధ్యక్షులు విజయ్‌కుమార్ ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, మురళీరెడ్డికి శాలువావేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అంజి, ప్రవీణ్‌కుమార్, కూటప్ప, డొల్ల నరసింహులు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# నీటి ట్యాంకుకు దారి కల్పించండి


వాటర్ ట్యాంకుకు అడ్డం పెట్టిన ఎద్దుల బండి

**సంజామలమేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో తెలుగు తమ్ముళ్లు రెచ్చిపోతున్నారు తెలుగు తమ్ముళ్ల బరితెగింపుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. త్రాగునీటి ట్యాంకుకు దారిని కల్పించాలని కోట వీధి కాలనీవాసులు కోరుతున్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లె గ్రామంలో కోట వీధిలో కాలనీలో 10వేల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకు ఉంది. ట్యాంకు ప్రక్కల ఉన్న కుటుంబాలు దారిని ఆక్రమించుకొని ట్యాంకుకు దారి లేదని నీటికి కోసం వచ్చే ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని కాలనీవాసులు పుల్లారెడ్డి, మంజుల వాపోతున్నారు. దారికి అడ్డంగా ట్రాక్టర్లు, ఎద్దులు, వ్యవసాయ పనిముట్లు పెట్టి దారి లేకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. స్థానిక ఉన్నతాధికారులు స్పందించి ట్యాంకు వద్దకు దారి కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంగళవారం పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బుడగ జంగాల కాలనీలోని ఇంటింటికి తిరిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. సదరన్ స్లాట్ ఓపెన్ అయ్యే లాగ చర్యలు తీసుకోవాలని పలువురు ఆమె దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుడగ జంగాల కాలనీ ప్రజలు ఎప్పటికీ మాతోనే ఉన్నారని అయితే సమస్యలు కూడా ఎక్కువగా ఈ

# ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి సాగునీరు అందిస్తాం

■ కలెక్టర్‌తో మాట్లాడి సదరన్ స్లాట్ ఓపెన్ అయ్యేలా చూస్తా .. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

కాలనీలోనే ఉన్నాయన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ కాలనీని ఎవరూ పట్టించుకోలేదన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో మా నాయకుడి మీద ఎన్నో తప్పుడు కేసులు పెట్టి ఇరికించారని ఏ ఒక్కటి నిరూపించలేకపోయారని మా నాయకుడు చంద్రబాబు ప్రజల మనిషి అని ఆమె అన్నారు. కలెక్టర్ తో మాట్లాడి సదరన్ స్లాట్ ఓపెన్ అయ్యేలాగా చూస్తామని ఆ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. వెలుగోడు రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేసేందుకు ఈరోజు శ్రీకారం చుట్టామని ప్రాజెక్టులు అన్నీ పూర్తిచేసి చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. ఉద్యానవన పంటలను ఎక్కువగా సాగు చేసేలాగా రైతులు చొరవ చూపారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష,టిడిపి నాయకులు చింతకుంట రాజశేఖర్ రెడ్డి, ఇటిక్యాల శేఖర్ రెడ్డి, నాగంజి, చాందిని తదితరులు పాల్గొన్నారు.



రిజర్వాయర్ నీటి విడుదల

**వెలుగోడు రిజర్వాయర్ నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే :** వెలుగోడు రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేసే కార్యక్రమంలో ఆత్మకూరు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడం జరిగింది.

## ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులే కీలకం




మాట్లాడుతున్న అధికారులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులే కీలకమని ఏఈఆర్ఓ, కల్లూరు, ఓర్వకల్లు మండలాల తహశీల్దార్లు ఆంజనేయులు, విద్యాసాగర్‌లు అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులకు నిర్వహిస్తున్న ట్రైనింగ్ కార్యక్రమం మంగళవారం ఓర్వకల్లులో నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో బూత్ లెవెల్ అధికారులకు ఎన్నికల నిర్వహణలో వారి పాత్ర, ఓటరు జాబితా రూపకల్పనలో వారి పాత్ర, ఇంటింటి సర్వే, ఫారం 6, 7, 8 లను ఏ విధంగా చేయాలి దానిలో వస్తున్న సమస్యలు, పరిష్కారాలపై 58మంది బిఎల్ఓలకు ట్రైనింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల సంగ్రామంలో ఓటరు జాబితా తయారీలో బిఎల్ఓలే కీలకమన్నారు. అసెస్మెంట్ పరీక్ష ఆన్‌లైన్ నందు నిర్వహించి సర్టిఫికేట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు డిటీ సతీష్, ఎలక్షన్ డిటీ అనురాధ, మాస్టర ట్రైనర్లు ఇంతియాజ్, హరిప్రసాద్, సూపర్‌వైజర్లు, మండలంలోని బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రని సన్నిధిలో కర్ణాటక మంత్రి



కర్ణాటక మంత్రిని మెమోంటోతో సత్కరిస్తున్న మఠం పీఠాధిపతి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్ణాటక రవాణా శాఖ మంత్రి డాక్టర్ రావులగారెడ్డి మంత్రాలయంకు విచ్చేశారు. ఆయనకు శ్రీరాఘవేంద్ర స్వామి మఠం సిబ్బంది ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికారు. ఆయన గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకున్నారు. శ్రీ రాఘవేంద్ర మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు కర్ణాటక మంత్రికి శేషం వస్త్రం కప్పి ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వాదించారు.

## ఆరెకటిక సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం...

**– అధ్యక్షులు కళ్యాణకారి రానోజి రావు**



నూతనంగా ఎన్నికైన ఆరెకటిక సంఘం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గంలో అరెకటిక సంఘం సభ్యులు, సోదరుల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రాలయం తాలుక ఆరెకటిక సంఘం అధ్యక్షులు కళ్యాణ కారి రానోజి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రైవేట్ వసతి గృహంలో నూతనంగా మంత్రాలయం తాలుక ఆరెకటిక సంఘం ఏర్పాటు చేశారు. సంఘం గౌరవ సలహాదారులు రాంపురం కళ్యాణకారి సోమోజీరావు, గౌరవ అధ్యక్షులు నరసింహారావు, అధ్యక్షులు రానోజిరావు, ఉప కార్యదర్శి నరేష్ రావు, కోశాధికారి హుసేంజి రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా సురేష్ రావు, రవి రావు, రాఘవేంద్ర రావు, అరగిద్ద ధర్మకారి ఈరన్న కళ్యాణకారి ఈరన్న, సుందర్‌రావు, శివలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆరెకటిక సంఘానికి ప్రధాన మూలాలైన సభ్యులుగా హుసేని, రాఘవేంద్ర, చిన్న సురేష్, మహేష్, భీమా, చిన్న భీమోజిలను ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులందరిని ఘనంగా సన్మానించారు.

# నాణ్యమైన విత్తనాలను అందించి..కల్తీని అరికట్టండి

– ఆర్గానిక్, స్వల్పకాలిక పంటలపై అవగాహన పెంచండి
– గ్రామాల్లో పర్యటించి రైతుల్లో స్ఫూర్తిని నింపాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** దేశంలో నంద్యాల అంటేనే సీడ్ హబ్ అనే పేరును కొందరి వల్ల దేశంలో కల్తీ విత్తనాలు ఎక్కడ దొరికినా నంద్యాలలో మూలాలు దొరుకుతున్నాయని కల్తీ విత్తనాలు అరికట్టాలని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని నేషనల్ సీడ్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న విత్తన శుద్ధిని పరిశీలించారు. మేనేజర్ మోహన్‌రాజుతో మాట్లాడి కొన్ని సూచనలు చేశారు. దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఏడాది నకిలీవిత్తనాలు అరికట్టడం, యూరియాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. రైతులు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఏ ప్రాంతంలో విక్రయిస్తున్నా వ్యవసాయ అధికారులకు తెలపాలన్నారు. అన్ని పరిశ్రమల్లో తనిఖీలు ముమ్మరం చేసి నకిలీ విత్తనాలు అరికట్టాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలన్నారు. కల్తీ విత్తనాలు మార్కెట్‌లోకి తీసుకుని వచ్చి నకిలీ విత్తనాలు రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త వంగడాలు సృష్టించడంలో నంద్యాలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు వచ్చాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్తకొత్త వంగడాలు సృష్టించాలని కోరారు. ప్రధానంగా అధికారులు గ్రామాల్లో పర్యటించి భూసార పరీక్షలు నిర్వహించాలన్నారు. సేంద్రియ ఎరువులు వాడేవారని



మేనేజర్ మోహన్‌రాజుతో మాట్లాడుతున్న అభిరుచి మధు

ప్రస్తుతం రైతులు ఎరువులు అధికంగా వేస్తున్నారన్నారు. ఎరువులు అధికంగా వేయకుండా సేంద్రియ ఎరువులు వాడే విధంగా రైతులకు చెప్పాలన్నారు. రాగులు, సజ్జలు, కొర్రలు తదితర వాటిని పండించే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రజలు అధికంగా మిల్లెట్స్ వంటకాలను ఆదరిస్తున్నారన్నారు. ఏయే రాష్ట్రాల్లో రైతులు అధికంగా వేసిన పంటలు ఇతర ప్రాంతాల్లో ఉన్న అధికారులు రైతులకు తెలియజేస్తే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టిపెట్టే విధంగా చేయాలన్నారు. స్వల్పకాలిక పంటలు 60,70రోజుల్లో వచ్చే కొత్తిమీర, పందిరి పంటలు సొరకాయ, బీర, కాకర, చిక్కుడు, దొండ పంటలు పండిస్తే రైతులకు ఆదాయం ఎక్కువగా ఉంటుందన్నారు. పొలాల్లో పురుగుమందులు ఎక్కువగా చల్లకుండా సేంద్రియ ఎరువులు వాడే విధంగా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. అధికారులు నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## వైభవంగా తాయమ్మవ్వకు ప్రత్యేక పూజలు

**– దేవాలయంలో యూనియన్ సంఘం సభ్యురాలు కృష్ణమ్మ పూజలు**



**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్‌యార్డు సమీపాన ఉన్న సెంట్రల్ వేర్ హౌస్ బియ్యం గోడౌన్ వద్ద ఉన్న తాయమ్మవ్వకు పూజలు నిర్వహించారు. మంగళవారం యూనియన్ సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఆదోని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ, సలహాదారుడు, రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్‌లు యూనియన్ కమిటీ అధ్యక్షులు బండారి కృష్ణ, కార్యదర్శి కిష్టప్ప, ఉపాధ్యక్షులు బండారి మారెప్ప కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హమాలి యూనియన్ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు హమాలీ యూనియన్ కుటుంబసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాము, వినోద్, ఉరుకుంద, ఈరన్న, రాము, ఆంజి, రమేష్, చిన్న లక్ష్మన్న, రామాంజి, ఎల్లప్ప, మునిదానప్ప, గోపాల్, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైల్ ఆఫ్ ట్రాఫిక్ కంట్రోల్



డ్రోన్ కెమెరాతో సిఐ మన్సూరుద్దీన్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలో ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ రైడింగ్, రాంగ్‌రూట్‌లను గుర్తించేందుకు డ్రోన్ కెమెరాతో ట్రైల్ ఆఫ్ ట్రాఫిక్ కంట్రోలింగ్‌ను నిర్వహించినట్లు ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ తెలిపారు. కర్నూలు నగరంలో రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడం ఒకవంతు అయితే ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్, సెల్‌ఫోన్ రైడింగ్‌ను కంట్రోల్ చేయడం సమస్యగా మారుతుందని దీనిని నియంత్రించేందుకే డ్రోన్ కెమెరా ద్వారా రాజ్‌విహార్, బుధవార పేట, సిక్యాంపు, గాయత్రీ ఎస్టేట్, బళ్లారి చౌరస్తా ముఖ్యమైన జంక్షన్‌లలో డ్రోన్ కెమెరాలను ఉపయోగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాంగ్ రూట్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌లో ఒకసారికి బదులు రెండు సార్లు పట్టుబడితే భారీ జరిమానాలు విధిస్తామన్నారు.

## నూతన వైద్యాధికారిణిగా డా.హేమంత సమీర

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నారాయణాపురం గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిగా డా.హేమంత సమీర బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న డా.కిరణ్ కుమార్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో డా.హేమంత సమీర బాధ్యతలు చేపట్టారు. వైద్య విద్య పూర్తి చేసుకున్న తరువాత మొట్టమొదటి పోస్టింగ్ గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం సంతోషంగా ఉందన్నారు. గిరిజనులకు వైద్య సేవలు అందించడం తాను అదృష్టంగా భావిస్తున్నానని మేజర్ న్యూస్‌తో ఆమె తెలిపారు.



## ఆశాజనకంగా పంట ఉత్పత్తుల ధరలు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్‌యార్డుకు వచ్చిన పంట ఉత్పత్తుల ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. వాము క్వింటాలు ధర రూ. 14,116లు, వేరుశనగకాయలు క్వింటం రూ.6970లు, మినుములు క్వింటం రూ.6597లు, కందులు క్వింటం రూ.6419లు, శనగలు క్వింటం రూ.5609లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. మొక్కజొన్న క్వింటం రూ.2357లు, ఉల్లిగడ్డలు క్వింటం రూ.1711లు, వాము పొట్టు క్వింటం రూ.5006లు పలికింది. రైతులు ఎంతో కష్టపడి పండించిన వ్యవసాయ పంట ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పిస్తుంది.

# చంద్రబాబు పాలనలోనే అభివృద్ధి సాధ్యం



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని,పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ అన్నారు.మండల పరిధిలోని గుండ్లమల్లాపురం గ్రామంలో మంగళవారం ప్రజా ప్రభుత్వ పాలనలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కె.యి శ్యాంకుమార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,క్షేత్ర స్థాయిలో సంక్షేమ,అభివృద్ధి కార్య క్రమాలు అమలు తీరును ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు.ఇటీవల ఐదు రోజుల క్రితం ప్రమాదంలో మృతి చెందిన హేమంత్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఆలంకొండ ఎస్.కె నబీ సాహెబ్,నాయకులు మాధాపురం యూ.గురుస్వామి,బోయబొంతిరాళ్ళ రఫి,అడ్వొకేట్ ప్రసాద్,పోతుగల్లు సాగునీటి సంఘం అధ్యక్షులు ఈ.సోమలింగన్న గౌడు,రామక్రిష్ణాపురం పి.దామోదర్ నాయుడు,కంబాలపాడు సద్దల రమేష్,స్థానిక నాయకులు బ్రహ్మయ్య,శ్రీరాములు, పుల్లన్నగౌడు, వెంకటరాముడు,మల్లేష్,ఇంకా పలువురు గ్రామాల నాయకులు, కార్యకర్తలు మల్లాపురం గ్రామ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, పురుగుల మందులు అమ్మితే కఠిన చర్యలు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని ఫర్టిలైజర్ షాపులను స్టేట్ ఎక్స్టర్నల్ అధికారులు మంగళవారం తనిఖీచేపెట్టారు రైతులకు నకిలీ పురుగుమందుల అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏడిఏ కేఎంఈ ప్రసాద్ నందికొట్కూరు ఏడిఏ గిరీష్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసులు తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిస్మిల్లా షాప్ కిసాన్ అగ్రి మాల్ గ్రోమోర్ల సెంటర్లలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మరియు స్టాక్ పరిశీలించారు. యూరియా డిఎపి 28 28 14 35 స్టాక్ పరిశీలించారు అధిక ధరలను అమ్మినట్లయితే షాప్స్ చేస్తానని, రైతులకు నకిలీ పురుగుమందుల అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు హెచ్చరించారు నాణ్యమైన మందులు ఎరువులు నిర్దేశించిన రేట్లకే అమ్మాలని ఏవో పీరు నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో స్టేట్‌ఎక్స్టర్నల్ అధికారులు, ఏఈఓ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



షాపులు తనిఖీ చేస్తున్న స్టేట్ ఎక్స్టర్నల్ అధికారులు

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలికి సత్కారం



బదిలీపై వెళ్లిన పుష్పలతను సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుంకన్న అద్యక్షతన బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు పుష్పలతకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయులు సుంకన్న, ఎన్. ప్రతాప్‌లు మాట్లాడుతూ బదిలీ ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయులకు తప్పనిసరి అని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. అంతేకాకుండా పుష్పలత విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించి వారి మన్ననలు పొందారని పాఠశాలకు సమయానికి రావడం , విధులపట్ల అంకిత భావం , చక్కటి సృజనాత్మకత మొదలైనటువంటి అంశాలను పాటించి తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించారని కె. సత్యప్రకాష్ పేర్కొన్నారు. సన్మాన గ్రహిత మాట్లాడుతూ తన శక్తివంచన మేరకు విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించి వారిని మంచి దారిలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ కలీం, ముంతాజ్ బేగం, మహేశ్వరమ్మ, విజయ, నాగరాజు, లక్ష్మీదేవి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రసాయనిక ఎరువుల వాడకం తగ్గించండి..ఎ.ఒ ప్రమీళ

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** రైతులు పంటల పై రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి వి. ప్రమీళ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని బుర్రారెడ్డిపల్లె , రామచంద్రాపురం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ప్రమీళ అద్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎ.ఒ ప్రమీళ మాట్లాడుతూ పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా పంటల భీమా చేయించుకోవాలని భూమిలేని రైతులు తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డు పొందాలని ఈ గుర్తింపు కార్డు ద్వారా ఎప్పుడైనా ప్రకృతి వైపరిత్యం వల్ల పంట నష్టం జరిగితే నష్టపరిహారం పొందవచ్చని మరియు మద్దతు ధరకు పంటలను విక్రయించవచ్చని అలాగే ఈ కౌలు కార్డు పొందడం ద్వార అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పంట సహాయం పొందవచ్చని ఆమె తెలిపారు. కావున కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డు సంబంధిత వి.ఆర్.ఒ ద్వారా పొందాలని మరియు మట్టి ఆధారంగా ఎరువులను ఉపయోగించాలని పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని నానో యూరియా నానో డిఎపి వాడకం వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రమీళ, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.




పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఎ.ఒ ప్రమీళ

# నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె డిపో మేనేజర్ ఏకపక్ష వైఖరికి నిరసనగా డిపో సెక్రెటరీ శ్రీనివాసులు రాష్ట్ర కార్యదర్శి భద్రావతి ఆధ్వర్యంలో డిపో గేటు నందు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా డిపో సెక్రెటరీ శ్రీనివాసులు భద్రావతి మాట్లాడుతూ డి.ఎం అక్రమంగా తన కోటరీ నందు ఉన్న ఒక ఎడిసిని మాత్రమే సఫలింగ్ చేయడం జరిగిందని వెంటనే రద్దు చేయాలని మెకానిక్‌లకు , అసిస్టెంట్‌లను కేటాయించాలని స్టోర్ నందు అసిస్టెంట్‌ను కేటాయించాలని బస్టాండు నందు రెగ్యులర్ కంట్రోలర్‌ను ఏర్పాటు చేయాలని ప్రయాణికులకు విద్యార్థులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచి నడపాలని కోవెలకుంట్ల, శ్రీశైలం, షెడ్యూలు సర్వీసులకు బస్సులకు రన్నింగ్ టైమ్ ఇవ్వాలని గ్యారేజి సిబ్బందికి అధునాతన పరికరాలను తెప్పించాలని చేయని తప్పులకు అక్రమ చార్జిసీటు ఇవ్వడం మానుకోవాలని అసోషియేషన్ నాయకులపట్ల సభ్యుల పట్ల మహిళా సిబ్బందిపట్ల దురుసుగా అసభ్యంగా మాట్లాడటం మానుకోవాలని సూచించారు. తాడిపత్రి మరియు నంద్యాల రూట్ల యందు 15 నిముషాలుక ఒక బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకుడు రీజనల్ మెంబర్ ఎస్.ఎస్‌వలి, గ్యారేజ్ సెక్రెటరీ దేవేంద్ర రెడ్డి, వేములయ్య, డిపో ప్రెసిడెంట్ జంబులయ్య, గఫార్, యల్లయ్య, తదితర నేషనల్ మజ్దూర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.




## చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం



మాట్లాడుతున్న టౌన్ ఎస్ఐ నగిన

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఎంతో అవసరం అని పట్టణ ఎస్ఐ నగిన అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో మంగళవారం అనంత విద్యాసంస్థల అధినేతఅనంతరామ సుబ్బారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు నేర చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. అలాగే డ్రగ్స్ వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు, సోషల్ మీడియా వినియోగంపై ఆమె విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం అనంత విద్యాసంస్థల అధినేత అనంతరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవిత లక్ష్యాలను, నైతిక విలువలు, సమాజంలో యువత బాధ్యతలు గురించి వివరించారు. ఈ సమావేశంలో అనంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కొల్లం నరసింహ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకరాచారి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పీ.4 సర్వేలో 1279 కుటుంబాలను గుర్తించాం

### వివరాలు వెల్లడించిన ప్రత్యేక అధికారి,ఎంపీడీవో

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండలం కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రాజు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్హత కలిగిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకొ నుటకు ఆర్థికంగా స్థిరపడిన వారు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పి ఫోర్ ద్వారా బంగారు కుటుంబాన్ని మార్గదర్శులు దత్తత తీసుకుని వారి ఉన్నతికికృషి చేసేలా చూడాలన్నారు. తహసిల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్, సభ్యులు జనార్ధన్ గుప్తా, ఆర్ ఎస్ ఆర్ గోపాల్, నబి రసూల్, గట్టు శంకర్ గౌడ్, పాల్గొన్నారు.



## ఇష్టంతో చదివినందుకు మంచి భవిష్యత్తు



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా వారు నిన్న విడుదల చేసిన సిఏ ఫైనల్ ఫలితాల్లో చాగలమర్రి విద్యార్థిఖాజీఅబ్దుల్‌సలాం ఉత్తమ ప్రతిభ కనబర్చారు. చాగలమర్రి జామియా మసీదు వీధికి చెందిన ఆటో డ్రైవర్ ఖాజీ అబ్దుల్ జలీల్ కుమారుడు ఖాజీ అబ్దుల్ సలాం చార్టెడ్ అకౌంట్ ఫైనల్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు.కాగా సలాం పదవతరగతి వరకు పట్టణంలోని జిల్లాపరిషత్ బాలురఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసారు. అబ్దుల్ సలాం సిఏ ఫైనల్ ఉత్తీర్ణత సాధించడం పట్ల తల్లితండ్రులు, బంధువులు పలువురు స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు. మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన తమ కుమారుడు ఉన్నత చదువుల కోసం ఎన్నో ఇబ్బందులు ఎదురైనాతాముకష్టపడిచదివించినందుకుమాకష్టంఫలించిందనితల్లిదండ్రులు పేర్కొన్నారు.

## రుద్రవరం మేజర్ పంచాయతీ ఈవో సుబ్బారావు సస్పెండ్

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** రుద్రవరం మేజర్ పంచాయతీఈవో సుబ్బారావును ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సంబంధించిన నిధులు దుర్వినియోగం తదితర అభియోగాలపై ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఆయన స్థానంలో రుద్రవరం మూడవ సచివాలయం పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున రెడ్డికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించి రికార్డులు అందజేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

## బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీని విజయవంతం చేయండి

### వైయస్ఆర్‌సిపి విస్తృత స్థాయి సమావేశానికి తరలిరండి
### మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి



బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వ తేదిన నిర్వహించే వైయస్ఆర్‌సిపి విస్తృత స్థాయి సమావేశానికి మండలంలోని వైయస్ఆర్‌సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని వైయస్ఆర్‌సిపి కార్యాలయం(ప్రభుత్వ ఆసుపత్రి పక్కన) ఉదయం 11:00 గంటలకు వైయస్ఆర్‌సిపి మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ హాజరౌతారన్నారు. కావున ఈ కార్యక్రమానికి వెల్దుర్తి మండలంలోని జడ్పిటిసి, ఎంపిపి, అన్ని గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా కార్యదర్శులు, మాజీ డైరెక్టర్లు, కో కన్వీనర్, ముఖ్య నాయకులు, ఇటీవల ప్రకటించిన వైయస్ఆర్‌సిపి అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, కమిటీల సభ్యులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, దివంగతనేత చెరుకులపాడు నారాయణరెడ్డి అభిమానులు పార్టీ శ్రేణులు తప్పనిసరిగా కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కేసుల పరిష్కారంలో న్యాయవాదులదే కీలక పాత్ర



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** భవిష్యత్తులో కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వ న్యాయవాదులదే కీలక పాత్ర అని సీనియర్ మరియు జూనియర్ సివిల్ న్యాయమూర్తులు ఎస్ శైలజ,పి.భాస్కర్‌లు అన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో మధ్యవర్తిత్వం మీద న్యాయవాదులకు శిక్షణ ఇచ్చారు. వ్యాజ్యం ద్వారా కంటే మధ్యవర్తిత్వం ద్వారానే ఎక్కువ సంతృప్తి లభిస్తుంది అన్నారు. మధ్యవర్తిత్వం నిర్వహించడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి, ఏ జి పి బాల గురివి రెడ్డి, ఏ పి పి శివప్రసాదరావు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయండి ..ఎమ్మెల్యే కు రైతుల వినతి

**సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే జయసూర్య**



**పాములపాడు మేజర్ న్యూస్ :**పాములపాడుమండల పరిధిలోని జూటూరు మజార గ్రామమైన కొల్స్ ఆనందపురం గ్రామంలో తాగునీరు,సాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు రైతులు వినతి పత్రం అందించారు. గ్రామంలో వర్షాధారంగానే పంటలు పండుతున్నా యని కెసి కెనాల్ పక్కనే వెళ్తున్న నీటిని వాడుకోలేకపోతున్నామని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా దగ్గర ఇతర మార్గాల ద్వారా సాగునీరు అందించాలని ఎమ్మెల్యేకి కోరారు. ఆయన స్పందిస్తూ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్ పల్చాని మహేశ్వర్ రెడ్డి,,రామలింగేశ్వర్ రెడ్డి మధుసూదన్ రావు, రుద్రవరం సర్పంచ్ రామస్వామి, పూసల కృష్ణ, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## చెత్త ద్వారానే అనారోగ్యానికి గురౌతాం..

**కర్నూలు డివిజనల్ అభివృద్ధి అధికారి రమణరెడ్డి**


చెత్తసేకరణ ప్రక్రియను పరిశీలిస్తున్న అధికారి రమణారెడ్డి

**వెల్దుర్తి,మేజర్‌న్యూస్‌:** చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం వలన అనారోగ్యాలకు గురౌతామని కర్నూలు డివిజనల్ అభివృద్ధి అధికారి రమణారెడ్డి అన్నారు. ఐవిఆర్ఎస్ ఫోన్‌కాల్స్‌లో భాగంగా మంగళవారం ఇంటింటి చెత్త సేకరణలో భాగంగా పట్టణంలోని 13వ వార్డులో సందర్శించి గ్రామంలోని ప్రజలతో మాట్లాడారు. ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా రిక్షాలు, ట్రాక్టర్‌లలో వేయాలని సూచించారు. ఆ తరువాత నక్కలతిప్ప దగ్గర ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. వర్మి కంపోస్ట్ తయారీ, విక్రయాల గురించి అడిగి తెలుసుకున్నారు. డిప్యూటి ఎంపిడిఓ రవికిషోర్, పంచాయితీ కార్యదర్శి కె.లక్ష్మినాథ్, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటితేమతో పోరాడే శక్తి సిహెచ్ డి టర్బోజల్ సాంకేతికతకే సాధ్యం

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్‌న్యూస్ :** దేశంలో తొలిసారిగా తేమతో పోరాడే సిమెంట్ సిహెచ్డి వాటర్‌గార్డును జె.ఎస్.డబ్ల్యూ సిమెంట్‌ఆవిష్కరించిందని ఆసంస్థచీఫ్ మార్కెటింగ్ అధికారి నీలేష్‌సర్వేకర్ పేర్కొన్నారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ దక్షిణాదిగృహాల్లో ఎక్కువగా కనిపించే అధిక తేమకు సంబంధించి సవాళ్లను ఎదుర్కొన గలిగేలా ఈ విప్లవాత్మకమైన సూపర్ ప్రీమియం, వాటర్ రెపె లెంట్ సిమెంటు రూపొందించినట్లు చెప్పారు. దక్షిణాది తీరా ప్రాంతపు తేమ, ఉష్ణ మండల రుతుపవనాలు, గాలిలో ఉప్పు శాతం ఉండటం అంటే వాతావరణం వల్ల కాంక్రీట్ దెబ్బతినడం, రీ బార్లు తుప్పు పట్టడం, తేమ జొరబడటం వంటి సవాళ్లు ఎదురవుతుంటాయి. సిహెచ్ డి వాటర్ గార్డ్ ఈ సవాళ్లను దీటుగా ఎదుర్కొంటుందని చెప్పారు.

## యాగంటిలో వేలాలు పూర్తి


వేలాలు నిర్వహిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:** బనగానపల్లె మండల పరిధిలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ యాగంటి ఉమామహేశ్వర దేవస్థానం మంగళవారంనాడు బహిరంగ వేలాలు నిర్వహించడం జరిగింది. ఈ వేలం నందు ఐస్‌క్రీం అమ్ముకొను హక్కుకుగాను పాతపాడు గ్రామానికి చెందిన బి. మల్లికార్జున రెడ్డి రూ. 6లక్షల25వేల రూపాయలకు వేలం దక్కించుకున్నారు మరియు రుద్రాక్ష మాలలు కరుంగలి మాలలు పూజల మాలలు రాగి కడియాలు అమ్ముకొను హక్కు కొరకు జరిగిన వేలాన్ని వెంకటేశ్వర్లు రూ. 10,35,000లకు దక్కించుకున్నారు. ఈ వేలాల నందు ఆలయ కార్యనిర్వహణ అధికారి పాండు రంగారెడ్డి పర్యవేక్షకులు బి.వి నర్సయ్య, యాగంటిపల్లె మౌళీశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలిఅడుగులో ఎమ్మెల్యేకు బ్రహ్మరథం


చిన్నారులతో కలసి విజయసాంకేతం చూపుతున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన సూపరిపాలనలో ముందడుగు కార్యక్రమం మండలంలో నాయకులు ప్రజలు విజయవంతం చేశారాని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిఅన్నారు. మండలంలో కే. సింగవరం,ఈర్లదిన్నె, మూడుమల గ్రామంలోమంగళవారం టీడీపీమండలాధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సూపరిపాలనలో ముందడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి నాయకులు, కార్యకర్తలనుండి ఘనస్వాగతం లభించింది. ఈ కార్యక్రమం ద్వారా ఇంటి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి సంబంధింత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అదే విదంగా కుటుంబానికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం,సబ్సిడీ గ్యాస్, పెన్షన్ పై అడిగి తెలుసుకున్నారు. అలాగే కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు సిసి రోడ్లు, డ్రైనేజీలు పై వివరించారు. అందుకు మహిళలు చిరునవ్వుతో సమాధానమిస్తూ కూటమిప్రభుత్వంలోచంద్రబాబునాయుడు చెప్పినట్టుగా ఇంట్లో ఎంతమంది విద్యార్థులు వున్న అందరికి తల్లికి వందనం ద్వారా డబ్బులు తల్లి బ్యాంకు ఖాతాకుబదిలీ చేశారాని చెప్పడంతో పాటు చిన్న పిల్లలు సైతం థాంక్యూ ముఖ్యమంత్రి సార్ థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ కూటమి ప్రభుత్వం పై ప్రేమను సాటుకున్నారు. అనంతరం శుద్ధమైన త్రాగునీరు అందించాలని ఎమ్మెల్యే ను కోరగా వెంటనే స్పందిస్తూ తప్పకుండా ఎటిగడ్డ గ్రామాలకు శుద్ధమైన త్రాగునీరు అందిస్తామని అందుకు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకొని తొందరలోనే స్వచ్ఛ మైన శుద్ధనీరు అందిస్తామని హామీ ఇచ్చారు. సింగల్ విండో ఛైర్మన్ చిన్నతిమ్మ ప్ప,అమర్నాథ్, యూత్‌వింగ్ అధ్యక్షుడు హరి, ధనుంజయ్, భీమ న్న,సింగవరం రాఘవరెడ్డి,ఈర్లదిన్నె వెంకటేశ్వరరెడ్డి,వెంకటరామి రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ ఆర్.పౌల్,భాస్కర్, రాముడు పాల్గొన్నారు.

## కల్లుకుంటలో వైభవంగా కౌడిపీర్ల ఉత్సవాలు

**చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన జనం**

**అలయ్ ఆటలతో కిటకిటలాడిన గ్రామం**



**పెద్దకడబూరు, మేజర్ న్యూస్:** పెద్దకడబూరు మండలం, కల్లుకుంట గ్రామంలో మంగళవారంఅంగరంగ వైభవంగా కౌడిపీర్ల ఉత్సవాలు జరిగాయి. కల్లుకుంటలోపీర్లపండగఅంటేనేఒకప్రత్యేకత ఉంటుంది. ఈ గ్రామంలో 'సావ్ సేన్' (అలయ్) చూడడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాదిమందిగా జనం తరలివచ్చారు. కులమతాలకతీతంగా గ్రామంలో ఈలలు, కేరింతలు, తప్పెట్ల మోతల మధ్య భక్తులు, యువకులు పెద్ద ఎత్తున అలయ్ ఆడుతూ ఎంతో సందడి చేశారు. సాయంత్రం గ్రామంలోపురవీధులమీదుగా మేళ తాళాలతో, తప్పెట్లతో పీర్లదేవుళ్ళను ఘనంగాఊరేగించడంకనువిందు చేసింది. వేలాది జనం కేరింతల మధ్యన పీర్ల దేవుళ్ళు అలయ్ బలయ్ తీసుకోవడం అశేష భక్త జనం భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కోసిగి సీఐ ఉపేంద్ర నేతృత్వంలో పోలీసు సిబ్బందితో ఈ వేడుకలను పర్యవేక్షించారు. అనంతరం గ్రామానికి సమీపంలో ఉన్న ఊరి బావుల వద్ద పీర్ల దేవుళ్లను నిమజ్జనం గావించారు. ఈ వేడుకల్లో పీర్ల నిర్వాహకులతో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అదేవిధంగా మేకడోన, నౌలకల్లు గ్రామాల్లో కూడా ప్రశాంతంగా పీర్ల ఉత్సవాళ్లు ఘనంగా జరిగాయి. పీర్ల ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దకడబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టడం జరిగింది.

## విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా


గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా ఉంటుందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా రాత్రి వేళల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్‌తో ఎటువంటి నేరాలు జరగకుండా రాత్రి గస్తీని పటిష్ఠం చేశామన్నారు. అనుమానస్పదంగా కనిపించే వ్యక్తుల వేలిముద్రలను సేకరించారన్నారు. ప్రజల భద్రత మరియు రక్షణలో భాగంగా అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు, రహదారులపై సంచరిస్తూ పోలీస్ పెట్రోలింగ్ చేస్తూ గస్తీ నిర్వహించినట్లు తెలిపారు. విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు ఎస్పీ ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, నేరాల కట్టడిపై నిఘా, రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రజల్లో అవగాహన, తదితర చర్యలు చేపట్టామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంక్‌అండ్ డ్రైవ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. విజిబుల్ పోలింగ్‌ను బలోపేతం చేయాలని ఆదేశించారు.

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

**- 20న ఆదోనిలో రాయలసీమ సాధన సమితి సమావేశం**



**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** పెండింగ్లో ఉన్న ఆర్డీఎస్ కుడికాలువ, గుండ్రేవుల, వేదవతి, పందికోన రిజర్వాయర్ పనులు త్వరితగతిన పూర్తి చేసి నీరు అందించాలని జిల్లా జలసాధన సమితి కన్వీనర్ శేషాద్రిరెడ్డి,మాజీ ఎంపీపీ కేవీ కృష్ణారెడ్డి, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకన్న, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి, పందికోన రిజర్వాయర్ ఆయకట్టు సమితి కన్వీనర్ కాశీవిశ్వనాథరెడ్డి డిమాండ్‌చేశారు. మంగళవారం మండల కేంద్రం గోనెగండ్లలోరైతు సంఘాలనాయకులతోసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ ప్రాజెక్టుల పనులను ఎళ్లు గడిచిన ఏ ప్రభుత్వం పూర్తి చేయడం లేదన్నారు. ఎన్నికల సమయంలో మాత్రం రైతులకు ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టు పనులు చేపట్టడం లేదన్నారు. ఒత్తిడి తీసుకువస్తే మాత్రం కంటి తుడుపుచర్యగా ఏదో ప్రకటన చేసి కాలయాపన చేస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లు పూర్తి అయినప్పటికీ రాష్ట్రంలో రెండు ప్రభుత్వాలు మారినప్పటికీ ప్రాజెక్టు ఊసేదన్నారు. పందికోన రిజర్వాయర్ ఉన్నప్పటికీ పంట కాలువలు లేకపోవడంతో రైతులకు సాగు నీరు అందడం లేదన్నారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పెండింగ్ ప్రాజెక్టు పనుల కోసం ప్రభుత్వం వెంటనే రూ. 2వేల కోట్లను విడుదల చేసి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గాజులదిన్నె ప్రాజెక్టు కింద 25 వేల ఎకరాలు సాగు కావాల్సి ఉండగా కేవలం 10 వేల ఎకరాలు మాత్రమే సాగు చేస్తున్నారన్నారు. పెండింగ్ ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యేంత వరకు రైతులు రాజకీయ పార్టీలకు అతీతంగా ఉద్యమించాలనిపిలుపునిచ్చారు. రైతులకు అవగాహన కల్పించేందుకు గాను ఈనెల20వతేదీన ఆదోని పట్టణంలో రైతులతోరాయలసీమ సాధన సమితిసమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి రైతులందరూ ఈసమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. నాయకులు మురళి నాయుడు,దొరబాబు, చికెన్‌రాజా, నాయుడు, ఉపేంద్ర, మహేశ్వర రెడ్డి, రాజా రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం | 16 జూలై 2025

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

● ఆగస్టు 15న ఉచిత బస్సు పథకం అమలు

● ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి



ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలికిన దృశ్యం

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, అన్నారు.మంగళవారం మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లె,ఆర్. బుక్కపురం, అంబాపురం గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఏడాది పాలనలో ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు వివరించారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం దశలవారిగా అమలు చేస్తుందని తెలిపారు.హామీలలో పింఛన్ల పెంపు,తల్లికి వందనం,ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని అన్నారు.

**శ్రీమద్దిలేటిస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోట్ల :** మండల పరిధిలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటిస్వామి,అమ్మవార్లను ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి దర్శించుకున్నారు. వారి రాకకు ఆలయ ఉప కమిషనర్ ,ఈఓ ఎం.రామాంజ నేయులు స్వాగతం పలికి స్వామి అమ్మవార్లకు ఆలయ వేదపండితులచే కుంకుమార్చన, మహా మంగళ హారతులతో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఆలయ మర్యాదలతో శాలువలతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని ,తీర్థప్రసాదాలు అందచేశారు .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉన్నాంఎల్లనాగయ్య, బుగ్గన ప్రసన్న లక్ష్మి,పోలూరు రాఘవరెడ్డి, భీమేశ్వర్ రెడ్డి,పాల శేఖర్,గ్రామాల నాయకులు సర్పంచ్ నాగరాజు,చిన్న మునీశ్వర్ రెడ్డి,లక్ష్మన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారి చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు అందజేస్తున్న దృశ్యం

# పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ భారీ నగదు



నగదును స్వాధీనం చేసుకొని, మాట్లాడుతున్న అర్బన్ సిఐ

**డోన్, మేజర్‌న్యూస్‌:** డోన్ పోలీసుల తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడింది. నంద్యాల జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్ రాణా, డోన్ డిఎస్‌పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంగళవారం వేకువజామున డోన్ 44వ నెంబర్ జాతీయ రహదారిపై చేపట్టిన తనిఖీల్లో నంద్యాలకు చెందిన అన్వర్ దగ్గర నుంచి రూ.37,90,000ల నగదును పట్టుకున్నట్లు పట్టణ సిఐ ఇంతియాజ్‌భాష, రూరల్ సిఐ సిఎం రాకేష్‌లు తెలిపారు. ఆ మేరకు మంగళవారం పట్టణ పోలీసుస్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. కర్నూలు నుంచి బెంగుళూరుకు వెళ్తున్న బస్సులో నగదు పట్టుబడినట్లు తెలిపారు. సరైన పత్రాలు లేని యెడల నగదును ఇన్‌కం ట్యాక్స్ వారికి అప్పచెబుతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్సై శరత్‌కుమార్‌రెడ్డి, రూరల్ ఎస్సై మమతలు పాల్గొన్నారు.

# నూతన కోర్టు నిర్మాణానికి స్థలం పరిశీలన

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ది



స్థల పరిశీలన చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టును నవాబుల కాలంనాటి భవనంలో నిర్వహిస్తున్నారు. వాటి స్థానంలో నూతన కోర్టు నిర్మాణం చేపట్టేందుకు స్థలాన్ని మంగళవారం నాడు కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఖబర్ది పరిశీలించారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ప్రతిమ , రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ నరసింహులు, బనగానపల్లె తహశీల్దార్ నారాయణ రెడ్డి మరియు ఆర్.అండ్.బి అధికారులు పరిశీలించారు. ఈ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సూచనల ప్రకారం కోర్టుకు కావాల్సిన అన్ని సౌకర్యాలను నిర్మాణంలో చేపట్టాలని ఆర్.అండ్.బి అధికారులకు సూచించారు. రాబోయే రోజుల్లో సబ్‌కోర్టు మంజూరైన యెడల రెండవ అంతస్తును నిర్మించడానికి పిల్లర్లను నాణ్యంగా నిర్మించాలని తెలిపారు. ప్రస్తుత భవనం వర్షపు నీరు లీకవుతుందని వీలైనంత త్వరలో స్థానిక అధికారుల సహకారంతో ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసుకోవాలని న్యాయవాదులకు జడ్జి సూచించారు. కోర్టు పరిసరాలను ప్రధాన న్యాయమూర్తి పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలను స్థానిక అధికారులకు వివరించారు. భవన నిర్మాణానికి ప్రతిపాదించిన డిపిఆర్ రిపోర్టులను ప్రధాన న్యాయమూర్తి క్షున్నంగా పరిశీలించి ఇటీవల కాలంలో ఆదోనిలో చేపడుతున్న భవనాలు అధికారులు ఒకసారి పరిశీలించి వాటి ఆధారంగా ఇక్కడ భవనాలు నిర్మించేందుకు ఆర్.అండ్.బి అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ ఖాజా హుసేన్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాసమూర్తి, సీనియర్ న్యాయవాదులు మాధవ రెడ్డి, పరశురామ్ రెడ్డి, అబ్దుల్ ఖైర్, వెంకటేశ్వర రెడ్డి, రెవెన్యూ అధికారులు, ఆర్.అండ్.బి అధికారులు, సి.ఐ మంజునాథ రెడ్డి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# స్క్వాడ్ వస్తేనే దొరుకుతున్నారు

■ 72 మెట్రిక్ టన్నుల ఎరువులు అమ్మకాలు నిలుపుదల

■ మండలంలో ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** సరైన పత్రాలు లేకుండానే ఎరువులు అమ్మకాలు వ్యవసాయ అధికారులు ఆకస్మిక దాడులు చేస్తేనే బండి ఆత్మకూరు మండలంలో వెలుగులోకి వస్తున్నాయని స్థానిక రైతులు నుండి ఆరోపణలు వినబడుతున్నాయి. ఎందుకు బండి ఆత్మకూరు లో మంగళవారం జరిగిన వ్యవసాయ అధికారుల తనిఖీలలో 72 మెట్టి కన్నుల ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయడంతో రైతుల ఆరోపణలకు బలం చేకూర్చాయి. మంగళవారం బండి ఆత్మకూరు మండల కేంద్రం లోని విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి తనిఖీ బృందం కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి అనంతపురం విజిలెన్స్ ఎస్సై గోపాలుడు, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ స్థానిక ఓంకారేశ్వర ఫర్టిలైజర్స్ దుర్గాభవాని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఇతనికీలలో ఓంకారేశ్వర ఎరువుల దుకాణం నందు రూ.12 లక్షలు, దుర్గా భవాని దుకాణంలో రూ.70 వేలు విలువైన ఎరువులను సరైన ధృవపత్రాలు లేనందువల్ల అమ్మకాలు నిలుపుదల చేశామని తెలిపారు. కోడూరులో స్టాక్ నిలువ వివరాలను ప్రతిరోజు వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులను ఆధునికరించాలని సూచించారు. ఎరువులను అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు తీసుకొని దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు తనిఖీలకు వస్తేనే ఎరువుల దుకాణాలలో భారీగా అవకతవకలు కనిపిస్తున్నాయని స్థానిక మండల వ్యవసాయ అధికారులు వీటిపై నిగా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక రైతాంగం కోరుతుంది. ఎరువుల కోసం సొసైటీ దగ్గర రైతులు గంటల తరబడి పడిగాపులు కాస్తుంటే ప్రైవేట్ వ్యాపారస్తులకు చేతుల్లోకి ఇంత పెద్ద మొత్తంలో ఎరువులు ఎలా వస్తున్నాయో ఉన్నత అధికారుల ప్రమేయంపై మండల రైతాంగం నుండి అనుమానాలు వినబడుతున్నాయి.



రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ వ్యవసాయ అధికారులు

# కూటమి ప్రభుత్వంలో రైతులకు కష్టాలు ఉండవు

– రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు భూమా అఖిల ప్రియ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకున్నా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు మంచి చేస్తున్నామని శ్రీశైలం, ఆళ్లగడ్డ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిల ప్రియలు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జలాశయం నుంచి హెడ్ రెగ్యులేటర్ ఒక గేటు నుంచి 1000 క్యూసెక్కుల నీటిని మద్రాసు కాలువకు ఎమ్మెల్యేలు విడుదల చేశారు. 24 గంటల తరువాత 5 వేల క్యూసెక్కులకు పెంచుతామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు ఇక్కడ కురవకపోయినా ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వర్షాల వల్ల తుంగభద్ర, జూరాల ప్రాజెక్టులు పూర్తిగా నిండటం వల్ల కెసి కెనాల్, తెలుగుగంగ కాలువలకు కృష్ణా జలాలు చేరి రైతుల భూములు సస్యశ్యామలమవుతాయని అన్నారు. ఎన్టీఆర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 16.95 టిఎంసిలు కాగా 2014-2019 వరకు రెండుసార్లు పూర్తి స్థాయిలో నీటిని నింపడం జరిగిందన్నారు. గత ఏడాది ఆగష్టు 2వ తేదీ నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు. నాల్గు ఆలస్యం కావడంతో రబీలో నీటి కోసం కొంత ఇబ్బంది పడ్డామని ఈసారి ఒక నెల ముందుగానే నీరు వచ్చాయని రైతులు నారుమళ్లను త్వరగా వేసుకోవాలని రబీలో నీటికి ఇబ్బంది ఉండదని అన్నారు. గతంలో మద్రాస్ కాలువకు 0 నుంచి 18 కిలో మీటర్ల వరకు లైనింగ్ లేదని అప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.360 కోట్లను కేటాయించారని తెలిపారు. టెండర్లు పిలిచే సమయానికి ప్రభుత్వం మారడంతో టెండర్లను మార్చి పనులు చేపట్టినా ఇంత వరకు పనులు చేయలేదని అన్నారు. గత ప్రభుత్వంలో కమీషన్లను తిని పనులు చేయకుండా వదిలేశారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో నీటి యాజమాన్య సంస్థ ఏర్పాటు చేయడంతో వాటి ద్వారా ప్రాజెక్టులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చూసుకోవడం కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ గంగమ్మ తల్లికి జలహారతి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు పెరిగా యని సాగునీటి కోసం రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేయాల్సి వచ్చిందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ఐఏడి మీటింగ్‌ల ఎమ్మెల్యేలు మాట్లాడే పరిస్థితి ఉండేది కాదని కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యలపై మాట్లాడే పరిస్థితి ఉందన్నారు. ముఖ్య మంత్రి రైతుల సమస్యల పట్ల స్పందిస్తున్నారని అన్నారు. వరద నీరు కడప, నెల్లూరు జిల్లాల్లో గల బ్రహ్మం సాగర్ డ్యామ్, మిగితా డ్యామ్‌లను నింపాలని అన్నారు. రైతుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుగంగ ఎస్‌సి ప్రతాప్, ఈఈ శంకర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఈఈ జవహర్ రెడ్డి, నంద్యాల ఈఈ దశరథ రామిరెడ్డి, డిఈలు వెంకటేశ్వర్లు, భార్గవి, నవజీవన్ రెడ్డి, ఏఈలు, తెలుగుగంగ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మెన్ సంజీవ కుమార్ రెడ్డి, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మెన్ రామలింగా రెడ్డి, వెలుగోడు, బండిఆత్మకూరు మండలాల టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



జలహారతి ఇస్తున్న ఎమ్మెల్యేలు

# తాతను కడతేర్చిన మనువడు

– బనగానపల్లెలో దారుణం

– మద్యం మత్తులో తాతపై దాడి



మృతి చెందిన అబ్బాస్ హుసేన్



నిందితుడు మున్నా

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలో మంగళవారంనాడు దారుణం చోటుచేసుకుంది. మద్యం మత్తులో మనువడు తాతపై బ్లేడుతో దాడి చేసి మృతికి కారణమయ్యాడు. బనగానపల్లె పట్టణంలోని బి.సి కాలనీకి చెందిన అబ్బాస్ హుసేన్‌పై మనువడు మున్నా బ్లేడుతో మద్యం మత్తులో దాడి చేయగా గాయాలైన అబ్బాస్ హుసేన్ మృతి చెందాడు. మున్నా త్రాగుడుకు బానిసై చెడు వ్యసనాలతో అల్లరి చిల్లరగా తిరిగేవాడు ఈ నేపథ్యంలో మంగళవారంనాడు త్రాగిన మైకంలో తాతపై బ్లేడుతో దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బనగానపల్లె పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.